**RAJIV GANDHI UNIVERSITY OF KNOWLEDGE TECHNOLOGIES**

(A.P Government Act 18 of 2008)

**PUBLIC RELATIONS OFFICE**

**Room No: 79, I-3, Administrative Block**

APIIIT- Nuzvid Campus, Krishna District, Andhra Pradesh-521202

Mail: pro@rguktn.ac.in, apro@rguktn.ac.in Mobile: 7382219873, 7989842715

Date: 1.06.2019
RGUKT, APIIIT, Nuzvid.

ప్రెస్ నోట్

### జూన్ 3 వ తేదీన ఆర్.జి.యూ.కే.టి. నూజివీడులో ప్రారంభం కానున్న APSSDC శిక్షణ కార్యక్రమం

ఆర్.జి.యూ.కే.టి. నూజివీడు ప్రాంగణంలో జూన్ 3 వ తేదీ నుంచి జూలై 5 వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (APSSDC) ఇంజనీరింగ్ విద్యార్థులకు శిక్షణా కార్యక్రమాన్ని (Advanced Training Program in engineering skills – అధునాతన ఇంజనీరింగ్ నైపుణ్యాలపై శిక్షణ) నిర్వహించనుంది. జూన్ 3వ తేదీన ఉదయం 11 గంటల నుండి ఆర్.జి.యూ.కే.టి. నూజివీడు ప్రాంగణంలోని SAC బిల్డింగ్'లో (విద్యార్థుల కార్యకలాపాల కేంద్రం) జరగనున్న ఈ కార్యక్రమ ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆర్.జి.యూ.కే.టి. ప్రాంగణాల ఉపకులపతి ఆచార్య వి. రామచంద్రరాజు గారు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ Special Chief Secretary for Labor Employment అయిన శ్రీ. జె.ఎస్.వి. ప్రసాద్ గారు, APSSDC ప్రధాన కార్యనిర్వాహక అధికారి డా.అర్జా.శ్రీకాంత్ గారు తదితరులు పాల్గొంటారని ఆర్.జి.యూ.కే.టి. నూజివీడు నిర్దేశకులు ఆచార్య డి.సూర్యచంద్రరావు గారు తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమానికి సమన్వయ కర్తగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ప్రాజెక్టు డైరెక్టర్ ఆచార్య బి. నాగేశ్వరరావు వ్యవహరిస్తున్నారని కూడా తెలిపారు. జూన్ 3 వ తేదీ నుంచి జూలై 5 వ తేదీ వరకు జరగనున్న ఈ శిక్షణా కార్యక్రమంలో 210 APSSDC Trainees, 90 మంది ఆర్.జి.యూ.కే.టి. నూజివీడు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొంటారు.

**- P.R.O I/c**
**RGUKT, NUZVID.**